## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382



www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

శని వారం

21. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-84

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృధ్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


## దేశాభివృద్ధిని అడ్డుకునేందుకు విష ప్రచారం



- 8ఏళ్ల ఎన్‌డిఎ పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట
- మరో 25 ఏళ్లపాటు అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిందే
- బిజెపి అధికారుల సమావేశంలో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 20 (అక్షర వెలుగు):** దేశాభివృద్ధిని అడ్డుకునేందుకు విష ప్రయత్నాలు జరుగుతున్నాయని.. వారి ఉచ్చులో పడొదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. రాజస్థాన్ రాజధాని జైపుర్‌లో జరుగుతున్న భాజపా జాతీయ పదాధికారుల సమావేశంలో ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. 8 ఏళ్ల భాజపా పాలన పేదల సంక్షేమానికి, సామాజిక భద్రతకు ఎంతో కృషి చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం విషం చిమ్ముతు న్నాయని మండిపడ్డారు. దీనికై చిన్నచిన్న ఉద్రిక్త ఘటనల కోసం వెతుకుతున్నాయని ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే కుటుంబ పార్టీలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. 2014 తర్వాత దేశ ప్రజలు నైరాశ్యం నుంచి బయటపడ్డారని.. నేడు ప్రజలు ఎన్నో ఆకాంక్షలతో ఉన్నారని మోదీ చెప్పారు. వారి ఆశలు నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉందని పదాధికారులకు సూచించారు. ప్రభుత్వ వ్యవస్థలపై అంతకుముందు ప్రజలు కోల్పోయిన విశ్వాసాన్ని భాజపా మళ్లీ తీసుకువచ్చిందన్నారు. నేడు ప్రపంచమంతా భారత్ వైపు ఆసక్తిగా

2

## దిశ నిందితుల ఎన్‌కౌంటర్ బూటకం



### హైకోర్టుకు బదిలీ చేసిన సుప్రీం ● అక్కడే చెప్పుకోవాలని సూచన

**న్యూఢిల్లీ, మే 20 (అక్షర వెలుగు):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ హత్యాచార నిందితుల ఎన్‌కౌంటర్ కేసుపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. హైకోర్టు, కింది స్థాయి కోర్టులో ఏం జరుగుతుందో తెలియదన్న సుప్రీం.. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక హైకోర్టుకు పంపుతామని పేర్కొంది. ఈ కేసుపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో...హైకోర్టు నిర్ణయిస్తుందని స్పష్టం చేసింది. దిశ హత్యాచార నిందితుల ఎన్‌కౌంటర్ కేసును సుప్రీంకోర్టు తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేసింది. ప్రభుత్వం, పిటిషనర్లు తమ వాదనలు హైకోర్టు ముందు వినిపించాలని ఆదేశించింది. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక కాపీని ప్రభుత్వం, పిటిషనర్లు ఇరువురికి ఇస్తారని చెప్పింది. సాఫ్ట్ కాపీ ఇవ్వాలని కమిషన్ న్యాయవాదికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో...హైకోర్టు నిర్ణయిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును తాము ప్రత్యేకంగా మానిటర్ చేయలేదని సీజేఐ ధర్మాసనం వ్యాఖ్యానించింది. దిశ నిందితుల ఎన్‌కౌంటర్ కేసుపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. కేసు తదుపరి విచారణ, తీసుకునే చర్యలపై హైకోర్టే

3

## నేటినుంచి కాంగ్రెస్ రైతు రచ్చబండ



- నెలరోజులపాటు వరంగల్ డిక్లరేషన్‌పై చర్చ
- అక్కంపేట రచ్చబండలో పాల్గొననున్న రేవంత్

**హైదరాబాద్, మే 20 (అక్షర వెలుగు):** తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ 21నుంచి రైతు రచ్చబండ నిర్వహిస్తోంది. వరంగల్ రైతు డిక్లరేషన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీపీసీసీ రైతు రచ్చబండ చేపట్టింది. ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ సొంతూరైన హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అక్కంపేటలో చేపట్టే రైతు రచ్చబండను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. శనివారం ఉదయం హైదరాబాద్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి అక్కంపేటకు బయలుదేరనున్నా రు. మధ్యాహ్నం ఒంటిగంటకు అక్కంపేటకు చేరుకొని రైతు రచ్చబండలో రేవంత్ రెడ్డి పాల్గొంటారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని టీపీసీసీ మే 21 నుండి నెలరోజుల పాటు రైతు రచ్చబండ నిర్వహిస్తోంది. కాగా రాష్ట్రంలోని 1200కు పైగా గ్రామాల్లో రచ్చబండ చేపట్టేందుకు టీపీసీసీ ప్రణాళిక రచించింది. వరంగల్ డిక్లరేషన్‌ను జనంలోకి బలంగా తీసుకెళ్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ డిక్లరేషన్‌కు మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. రాహుల్ గాంధీ పాల్గొన్న వరంగల్ రైతు సంఘర్షణ సభలో తీసుకున్న

2

## వెనకబడిన వర్గాలకు అండగా ఉంటా

- తెలంగాణలోనూ పోటీకి సిద్ధం
- వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకమన్న పవన్ కళ్యాణ్

**యాదాద్రి, మే 20 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన అన్ని వర్గాల వారికి అండగా ఉంటానని జనసేనాని పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో మంది త్యాగాలు చేశారన్నారు. సామాజిక మార్పు కోసమే జనసేన అని స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కీలక ప్రకటన చేశారు. రాబోయే ఎన్నికల్లో మూడోవంతు స్థానాల్లో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతీ నియోజకవర్గంలో 5 వేల ఓట్లు ఉన్నాయని తెలిపారు. పవన్ వ్యాఖ్యలతో అభిమానులు, కార్యకర్తలు ఆనందంలో మునిగితేలుతున్నారు. జనసేనాని శు



3

## పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు కెసిఆర్ తీపి కబురు

### వయోపరిమితిని మరో రెండేళ్లు పొడిగింపు




**హైదరాబాద్, మే 20 (అక్షర వెలుగు):** పోలీస్ ఉద్యోగం సంపాదించేందుకు పోటీపడుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు సీఎం కేసీఆర్ తీపి కబురు అందించారు. పోలీసు శాఖ ఉద్యోగ నియామకాల్లో అభ్యర్థుల వయోపరిమితిని మరో రెండు సంవత్సరాలు పొడిగించాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 95 శాతం స్థానికత మొదటిసారిగా అమలులోకి రావడంతో పాటు, రెండేళ్లు కరోనా కారణంగా, తెలంగాణ

2

## రాష్ట్ర అవతరణోత్సవాలపై సిఎస్ సమీక్ష

**హైదరాబాద్, మే 20 (అక్షర వెలుగు):** రాష్ట్ర అవతరణ వేడుకల ఏర్పాట్లపై సీఎస్ సోమేశ్ కుమార్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీపీ మహేందర్ రెడ్డి తోపాటు వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలిన అధికారులను ఆదేశించారు. అనంతరం సీ.ఎస్. సోమెష్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న సీఎం కేసీఆర్ ముందుగా అమర వీరుల స్తూపం వద్దకు చేరుకుంటారని, అక్కడ తెలంగాణ అమరులకు నివాళు లు అర్పిస్తారని తెలిపారు. అనంతరం పబ్లిక్‌కు చేరుకొని జాతీయ పతాకావిష్కరణ గావిస్తారని పేర్కొన్నారు. పోలీసు దళాల గౌరవ అందనాన్ని స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని తెలిపారు. అదేరోజు సాయంత్రం 30 రవీంద్ర భారతిలో నిర్వహించే కవి సమ్మేళనానికి సీఎం హాజరవుతారని ఆయన తెలిపారు.




## జ్ఞానవాపి మసీదు వ్యవహారంపై సుప్రీం సంచలన నిర్ణయం

- కేసును సివిల్ జడ్జి నుంచి జిల్లా జడ్జికి బదిలీ
- మసీదులో ప్రార్థనలను యధావిధిగా కొనసాగించాలని ఆదేశం
- మీడియాకు లీకులపై ధర్మాసనం ఆగ్రహం



**న్యూఢిల్లీ, మే 20 (అక్షర వెలుగు):** వారణాసిలోని జ్ఞానవాపి మసీదు కేసులో సర్వే కోసం సివిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు శుక్రవారం చెప్పింది. అయితే విచారణను సివిల్ జడ్జి నుంచి వారణాసి జిల్లా జడ్జికి బదిలీ చేసింది. ఈ సర్వేలో కనిపించిన శివలింగం తదితర దేవతలను పూజించే హక్కులను కల్పించాలని హిందూ పక్షం దాఖలు చేసిన

2

## స్వర్ణం గెలిచిన నిఖత్ జరీన్‌కు అభినందనలు

### స్పీకర్ పోచారం తదితరుల ప్రశంసలు

**నిజామాబాద్, మే 20 (అక్షర వెలుగు):** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌లో షిప్‌లో స్వర్ణం గెలిచిన నిఖత్ జరీన్‌కు తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు. ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో 52 కేజీల విభాగంలో స్వర్ణం గెలిచి చరిత్ర సృష్టించిన నిజామాబాద్ ముద్దుబిడ్డ, తెలంగాణ యువ బాక్సర్ నిఖత్ జరీన్‌కు అభినందనలు అంటూ స్పీకర్ తెలిపారు. ఆమె తెలంగాణకు గర్వకారణమన్నారు. తెలంగాణతో పాటు దేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చిందని నిజామాబాద్ జిల్లా నేతలు పార్టీలకు



2

## బీబీ నగర్ ఎయిమ్స్‌పై కిషన్ రెడ్డి అబద్దాలు

- భూబదలాయింపు చేసినా బుకాయింపులా
- మండిపడ్డ మంత్రి హరీష్ రావు




**యాదాద్రి భువనగిరి, మే 20 (అక్షర వెలుగు):** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎయిమ్స్‌కు భూ బదలాయింపు చేయలేదని కిషన్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని ధ్వజమెత్తారు. ఎయిమ్స్‌కు భూ బదలాయింపు జరిగినట్టు తెలంగాణ ప్రభుత్వం కాగితలతో సహా రుజువులు చూపించే సరికి కిషన్ రెడ్డి నాలుక కరుచుకున్నాడని హరీశ్‌రావు తెలిపారు. శుక్రవారం ఉదయం బీబీ నగర్ ఎయిమ్స్‌ను సందర్శించిన సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. బీబీ నగర్ ఎయిమ్స్‌లో ఇంత వరకు పూర్తిస్థాయిలో కేంద్రం ప్రొఫెసర్‌లను నియమించలేదన్నారు. 185 మంది ప్రొఫెసర్లు అవసరం ఉండగా 95 మందిని మాత్రమే

2

## ఢిల్లీ బయలుదేరిన సిఎం కెసిఆర్

### నేడు చండీఘడ్‌లో రైతు కుటుంబాలకు పరామర్శ



**హైదరాబాద్, మే 20 (అక్షర వెలుగు):** జాతీయ స్థాయి పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు బయల్దేరారు. బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో కేసీఆర్ బృందం ఢిల్లీకి వెళ్లింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం కేసీఆర్ వివిధ రాజకీయ పార్టీల నేతలతో భేటీ అవుతారు. ప్రముఖ ఆర్థికవేత్తలతో సమావేశమై, దేశ ఆర్థిక పరిస్థితులపై చర్చిస్తారు. జాతీయ మీడియా సంస్థల జర్నలిస్టు ప్రముఖులతో భేటీ అవుతారు. 22వ తేదీన సీఎం ఛండీగఢ్‌కు వెళ్తారు. జాతీయ రైతు ఉద్యమంలో అసువులు బాసిన పంజాబ్, హర్యానా, యూపీ, ఢిల్లీకి చెందిన సుమారు 600 రైతుల కుటుంబాలను పరామర్శిస్తారు. వారికి ఆర్థికంగా భరోసానిచ్చేందుకు ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున చెకులను పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్, పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్‌తో కలిసి చేపడతారు. సుమారు 4 రోజులపాటు

2


## అయోధ్య పర్యటన వాయిదావేసుకున్న రాజ్‌థాకరే

**ముంబై, మే 20 (అక్షర వెలుగు):** వచ్చే నెల 5వ తేదీన అయోధ్యను సందర్శించాలని అనుకున్న మహారాష్ట్ర నవ నిర్మాణ సేన అధినేత రాజ్ థాకరే తన పర్యటనను వాయిదా వేసుకున్నట్లు శుక్రవారం ప్రకటించారు. వాయిదా వేయడానికి గల కారణాలను పూణెలో 22వ తేదీని నిర్వహించే ర్యాలీలో చెప్తానని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి థాకరే అయోధ్య పర్యటనపై చాలా వ్యతిరేకత వచ్చింది. ఉత్తర భారతీయులపై గతంలో రాజ్ థాకరే విరుచుకుపడ్డారు. ఉత్తర ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారిని వ్యతిరేకిస్తూ అనేక తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ మహారాష్ట్ర పట్ల విధేయతను కూడా ప్రశ్నించారు. వీటన్నిటినీ గుర్తు చేస్తూ యూపీ, బిహార్‌కు చెందిన నేతలు రాజ్ థాకరే అయోధ్య పర్యటనను తీవ్రంగా వ్యతిరించారు.




## విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు

### జిల్లా విద్యాశాఖాధికారికి మంత్రి తలసాని ఆదేశం



- గాంధీ పేరుతో కాంగ్రెస్ రాజకీయం
- సికింద్రాబాద్ గాంధీ విగ్రహం తొలగించేది లేదు: తలసాని

**హైదరాబాద్, మే 20 (అక్షర వెలుగు):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అదేశించారు. శుక్రవారం సనత్ నగర్ నియోజక వర్గం పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ పరిధిలో వున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా ? ఏమైనా ఇబ్బందులు

2

## వ్యక్తి కిడ్నీలో 206 రాళ్లు

### గంటపాటు శ్రమించి తొలగించిన వైద్యులు

**హైదరాబాద్, మే 20 (అక్షర వెలుగు):** ఓ వ్యక్తి కిడ్నీలో ఒకట్రెండు రాళ్లు కాదు.. ఏకంగా 206 రాళ్లు బయటపడ్డాయి. ఈ రాళ్లను చూసిన వైద్యులు, అతని కుటుంబ సభ్యులు షాకయ్యారు. తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న బాధితుడికి గంట పాటు సర్జరీ చేసిన వైద్యులు రాళ్లను తొలగించారు. నల్లగొండ జిల్లాకు చెందిన వీరమళ్ల రామకృష్ణయ్య(56)కు ఆరు నెలల క్రితం కడుపులో నొప్పి రావడంతో స్థానిక వైద్యుడిని సంప్రదించాడు. ఆ డాక్టర్ ఇచ్చిన మందులు వాడటంతో నొప్పి తగ్గిపోయింది. కానీ ఆ నొప్పి క్రమక్రమంగా అధికమైంది. భరించలేని నొప్పి రావడంతో.. హైదరాబాద్‌లోని అవేర్ గ్లోబల్ హాస్పిటల్ వైద్యులను సంప్రదించాడు. రామకృష్ణయ్యకు వైద్యులు పరీక్షలు నిర్వహించగా, కిడ్నీల్లో రాళ్లు ఉన్నట్టు గుర్తించారు. దీంతో బాధితుడికి గంట పాటు సర్జరీ నిర్వహించి, 206 రాళ్లను తొలగించారు. ప్రస్తుతం రామకృష్ణయ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు చెప్పారు. సర్జరీ చేసిన రెండో రోజే ఆయనను డిశ్చార్జి చేశామన్నారు.

2

## సంపాదకీయం

# జయహో నిఖత్ జరీన్ !

మొన్నటికి మొన్న థామస్ కప్..ఇప్పుడు బాక్సింగ్‌లో స్వర్ణం.. నిజంగా మనమంతా గర్వించదగ్గ క్షణాలు. అచ్చంగా మన తెలుగమ్మాయి విశ్వక్రీడా ప్రపంచంలో మన త్రివర్ణ పతకాన్ని గర్వంగా రెపరెప లాడించింది. స్వర్ణాన్ని ముద్దాడింది. ఆ అమ్మాయే.. ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్. ఈ పేరుతో ఇప్పుడు తెలుగునేల పులకరించింది. ఆమెను కన్న తల్లిదండ్రులు నిజంగా అదృష్టవంతులే. ఆమెను వెన్నంటి ప్రోత్సహించిన వారికి, అండగా నిలిచిన కోచ్‌లకు మనమంతా సలామ్ చేయాల్సిందే. ఇలాంటి ఆణిముత్యాన్ని మనకు అందించిన ఈ నేలకు నమస్కరించాల్సిందే. భగభగమండుతున్న ఎండల్లో హాయి గొలిపే లతామంగగేష్కర్ పాటలా నిఖిత్ జరీనా గెలుపు పన్నీటి జల్లులా భారత్ గడ్డపై సౌమ్యంగా వినిపించింది. ఉప్పొంగిన ప్రజలు వీధుల్లోకి వచ్చి కాలర్ ఎగురేసి..మీసం మెలేసేలా చేసింది. ఇప్పుడు అంతా జరీనా తమ ఆడబిడ్డ అంటూ ఆనందందంతో ఉప్పొంగిపోతున్నారు. నిజానికి ఆమె పోరాటానికి మనమంతా సెల్యూట్ చేయాల్సిందే! నిజామాబాద్‌లోని మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన ఆమె.. ప్రపంచ ఛాంపియన్ టైటిల్ నెగ్గే దిశగా సాగించిన ప్రయాణం స్ఫూర్తిదాయకం. అబ్బాయిలకు ధీటుగగా అమ్మాయిలు తీసిపోరని మరోమారు గుర్తు చేసింది. ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌గా నిలిచిన తొలి తెలుగమ్మాయి.. మొత్తం మీద భారత అయిదో బాక్సర్.. ఇదీ ఇప్పుడు మన నిఖత్ జరీన్ రికార్డు. రింగ్‌లో సివంగిలా.. ప్రత్యర్థులకు సింహస్వప్నంలా.. పంచ్‌లతో చెలరేగి సరికొత్త చరిత్ర సృష్టించింది. అయితే అసలే మధ్యతరగతి జీవితం.. అందులో ప్రోత్సాహం అంతంత మాత్రమే. అయినా పట్టుదలే ఆమెను ప్రపంచ స్థాయి బాక్సర్‌గా నిలిపింది.ఆమె ప్రయాణం ఎన్నో ఒడుదొడుకులతో సాగింది. సవాళ్ల బాటలో.. ఆమె సవారీ చేసింది.ఎలాంటి అవాంత రాలు ఎదురైనా.. అడ్డంకులు పలకరించినా.. ఎదురించి నిలిచింది. బాక్సింగ్‌పై ప్రేమను వదులుకోకుండా తన గగమ్యాన్ని ముద్దాడింది. రింగ్‌లో ప్రత్యర్థులతో.. బయట సవాళ్లతో పోరాడింది. రెండుచోట్లా విజయాలు సాధించి అస్సలు తగ్గేదేలే అని చాటింది. అడుగడుగునా అడ్డంకులు.. వేలాకోళాలు.. విమర్శలతో ఎదురు దాడి.. ఎగతాళి వ్యాఖ్యలు.. అయినా ఆమె ఆగలేదు... తగ్గలేదు. అందుకే ఇప్పుడామె సాధించిన విజయం తో దేశం గర్వంగా ఉప్పొంగిపోతోంది. ఇప్పుడామె గెలుపు గొప్ప కిక్కునిస్తోంది. 13 ఏళ్ల వయసులో ఆ అమ్మాయి బాక్సింగ్‌లో తలపడుతున్న అబ్బాయిలను చూసినప్పుడే తాను అలా చేయాలని అనుకుంది. కానీ అక్కడ తనకు బాక్సింగ్ చేస్తున్న ఆడపిల్లలు కనిపించలేదు. అమ్మాయిలు ఎందుకు బాక్సింగ్ చేయడం లేదంటూ తండ్రిని అడిగింది. వాళ్లకు బలం తక్కువగా ఉంటుంది కదా? అని ఆయన నవ్వుతూ బదులిచ్చాడు. బాక్సింగ్‌లో మహిళల బలాన్ని చాటాలని అప్పుడే ఆ అమ్మాయి నిర్ణయించుకుంది. క్రీడల్లో రాణించాలంటే పెద్ద పెద్ద నగరాల్లో అత్యుత్తమ వసతుల మధ్య శిక్షణ తీసుకోవాలి అనే మాటలు తప్పని నిఖత్ నిరూపించింది. తపన, పట్టుదల, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని చాటిచెప్పింది. నిజామాబాద్‌లోనే అరకొర వసతుల మధ్య సాధన చేసిన ఆమె బాక్సింగ్‌పై పట్టు సాధించింది. రాష్ట్రస్థాయిలో సత్తాచాటింది. 2010 జూనియర్ జాతీయ ఛాంపియన్‌షిప్‌లోస్వర్ణంతో అదరగొట్టింది. విశాఖపట్నంలోని సాయ్ శిబిరంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వర రావు శిక్షణలో మరింత రాటుదేలింది. 2011లో 15 ఏళ్లకే జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. చిరంజీవి దగ్గర మెళకువలు నేర్చుకుంది. సీనియర్ స్థాయిలోనూ మెరిసింది. దీంతో భారత బాక్సింగ్‌కు మరో స్టార్ దొరికినట్లేనని అంతా అనుకున్నారు. కానీ నిఖత్ పోటీపడే 52 కేజీల విభాగంలోనే అప్పటికే దిగ్గజం మేరీకోమ్ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. అది తనకు పెద్ద అడ్డంకిగా మారింది. వీటిని లెక్కచేయకుండా చేతులకు గ్లౌజులు తొడిగి రింగ్‌లో అడుగు పెట్టింది. కానీ సాధన చేద్దామంటే.. మరే అమ్మాయి కూడా లేదు. అందుకే అబ్బాయిలతో కలిసే ప్రాక్టీస్ చేసింది. దెబ్బలు తిన్నది. తిరిగి ధైర్యంగా నిలబడింది. పోరాటాన్నే నమ్ముకుంది. బోర్న్‌విటా ప్రకటనలో క్రికెటర్ ధోనీతో కలసి ఓ అమ్మాయి క్రికెట్ ఆడిన చందంగా..గేమ్ అబ్బాయిలదా.. అమ్మాయిల దా కాదు.. స్టామినాది..అన్నట్లుగా తన సత్తా చాటింది. నిజంగా జరీనా కోసమే ఈ యాడ్ సృష్టించారా అన్నట్లుగా మన చిన్నది చిచ్చరపిడుగు అయ్యింది. చిన్నతనం నుంచే చాలా చురుగ్గా ఉండే నిఖత్ ఆటలంటే ఇష్టం పెంచుకుంది. పాఠశాల స్థాయిలో అథ్లెటిక్స్‌లో మెరిసింది. అయితే అమ్మాయిలు ఎందుకు బాక్సింగ్ చేయకూడదనే ప్రశ్న వేసుకోవడంతో.. తన జీవితమే మారిపోయింది. ఆమె అడుగులు బాక్సింగ్ వైపు పడ్డాయి. అప్పుడే సవాళ్లూ స్వాగతించాయి. ముందుగా రింగ్ బయటే ఆమెకు అడ్డంకులు ఏర్పడ్డాయి. కుటంబ కట్టుబాట్లు ఓ వైపు.. ఆడపిల్లకు బాక్సింగ్ ఎందుకంటూ వినిపించే మాటాలు మరోవైపు.. ముఖం మీద గాయాలైతే ఎవరూ పెళ్లి చేసుకోరనే వ్యాఖ్యలు ఇంకోవైపు. ఇలా ఎన్నో అవరోధాలు ఎదురైనా ఆమె తన లక్ష్యాన్ని వీడలేదు. తండ్రి మహమ్మద్ జమీల్ అహ్మద్ ఆమెకు అండగా నిలిచాడు. తనయను ఛాంపియన్‌గా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. అబ్బాయిలతోనే కలిసి ఆమె ప్రాక్టీస్ చేసేది. వాళ్లతోనే తలపడేది. షంసముద్దీన్ (బాక్సర్ మహమ్మద్ హుసాముద్దీన్ తండ్రి) దగ్గర శిక్షణ తీసుకునేది. షార్ట్‌లు, స్లీవ్‌లెస్ టాప్స్ వేసుకుని ప్రాక్టీస్ చేయాల్సి రావడం వల్ల ఓ వర్గం నుంచి నిఖత్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కానీ తండ్రి ప్రోత్సాహంతో ఆమె ముందుకు సాగింది. సంప్రదాయాలు..కట్టుబాట్ల విషయాల్లో ఎదురయ్యే మాటలు, విమర్శలను వారు లెక్కచేయలేదు. 2018లో భుజం గాయం కారణంగా దాదాపు ఏడాది పాటు ఆటకు దూరంగా ఉంది. దీంతో నిఖత్ గురించి అందరూ మర్చిపోయారు. కానీ పడిలేచిన కెరటంలా ఆమె దూసుకొచ్చింది. అంతర్జాతీయ వేదికలపై సత్తాచాటింది.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# వ్యాప్తంగా చల్లబడ్డ వాతావరణం

## మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



**హైదరాబాద్, మే 20 (అక్షర వెలుగు):** రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం చల్లబడింది. భారీ ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం కలిగింది. గత రెండు రోజుల నుంచి రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అయితే మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గురువారం రోజు నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల్, నారాయణపేట్, సూర్యాపేట, మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. కాగా ఉత్తర,దక్షిణ ద్రోణి మధ్యప్రదేశ్ నుంచి మరాఠ్వాడా, ఇంటీరియర్ కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు సముద్ర మట్టం నుంచి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించిందని వివరించింది. హైదరాబాద్ నగరంలో గురువారం నాడు గరిష్ఠంగా 35.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాబోయే 48 గంటల్లో ఆకాశం మేఘావృతమై ఉండనుందని వాతావరణ శాఖ తెలిపింది. నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో నగరంలో 36 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

# విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు

(మొదటి పేజి తరువాయి) ఉన్నాయా? పాఠాలు మంచిగా చెబుతున్నారా.. వంటి పలు విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మన బస్తీ -మన బడి కార్యక్రమంలో భాగంగా 19 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన అందుతున్న తీరు గురించి విద్యార్థులు, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరని, 5 తరగతులకు గాను కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని మంత్రికి వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించేలా చర్యలు తీసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి రోహిణిని మంత్రి ఆదేశించారు. అంతేకాకుండా పాఠశాలలో చేపట్టవలసిన అభివఅద్ధి పనులు, సిబ్బంది కొరత కు సంబంధించి పూర్తిస్థాయి నివేదికను రూపొందించి అందజేయాలని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం తో పాటు సమగ్రమైన అభివృద్ధి, మౌలిక సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మన ఊరు -మనబడి, మన బస్తీ - మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 26,065 పాఠశాలలను గుర్తించి 7,289.54 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. ÷రిదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా 9,123 పాఠశాలల పనులను 3,497.62 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు వివరించారు. హైదరాబాద్ జిల్లాలో 499 ప్రాథమిక, 9 ప్రాథమికోన్నత, 182 ఉన్నత పాఠశాలలను కలుపుకొని 690 పాఠశాలలు ఉండగా, హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల పరిధిలో 239 పాఠశాలలను అభివఅద్ధి పనులు చేపట్టేందుకు మొదటి దశలో ఎంపిక చేశామన్నారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రభుత్వ విద్యపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు.

# ఢిల్లీ బయలుదేరిన సిఎం కెసిఆర్



(మొదటి పేజి తరువాయి) సీఎం కేసీఆర్ చండీగఢ్‌లో గడుపుతారు. 26న సీఎం కేసీఆర్ బెంగళూరులో పర్యటిస్తారు. మాజీ ప్రధాని దేవెగౌడ, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామితో సమావేశమవుతారు. 27న బెంగళూరు నుంచి రాలేగావ్ సిద్ధికి వెళ్తారు. సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారేతో భేటీ అవుతారు. అనంతరం షిర్డీ వెళ్లి సాయిబాబాను దర్శించుకొని..తిరిగి హైదరాబాద్ చేరుకొంటారు. 29 లేదా 30వ తేదీన.. బెంగాల్, బీహార్ రాష్ట్రాల పర్యటనకు సీఎం కేసీఆర్ సంసిద్ధం కానున్నారు. గల్వాన్ లోయలో వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలను ఆదుకోనున్నారు.

# దిశ నిందితుల ఎన్‌కౌంటర్ బూటకం



(మొదటి పేజి తరువాయి) నిర్ణయిస్తుందని చెప్పింది. కింది స్థాయి కోర్టులో ఏం జరుగుతుందో తెలియదన్న సుప్రీం.. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక హైకోర్టుకు పంపుతామని పేర్కొంది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసులో నివేదిక చూడకుండా కేసులో వాదనలు వినడం సాధ్యం కాదని వ్యాఖ్య నించింది. ప్రభుత్వంతో మాట్లాడి రావాలని తెలంగాణ న్యాయ వాదులకు సీజేఐ ధర్మాసనం చెప్పింది.

# దేశాభివృద్ధిని అడ్డుకునేందుకు విషప్రచారం



(మొదటి పేజి తరువాయి) చూస్తుందని పేర్కొన్నారు. స్వాతంత్య్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా.. రాబోయే 25 ఏళ్లకు లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. వాటి కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. భాజపా నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఈ నెలతో 8 ఏళ్లు పూర్తిచేసుకుంటుంది. ఈ ఎనిమిదేళ్ల పాలనలో ఎన్నో విజయాలను అందుకున్నాం. పేదల సంక్షేమం, సామజిక న్యాయం, సుపరిపాలనకు ఎంతో కృషిచేశాం. భాజపా అంటే దేశ ప్రజలకు ప్రత్యేకమైన అభిమానం ఉంది. దేశ ప్రజలంతా ఎంతో విశ్వాసంతో, ఆశగా ఎదురు చూస్తున్నారుని నరేంద్ర మోదీ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్దిదారులకు అందేలా కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. దేశాభివృద్ధిని అడ్డుకునేందుకు విష ప్రయత్నాలు జరుగుతున్నాయని.. వారి ఉచ్చులో పడొద్దని విజ్ఞప్తి చేశారు. వారిని పట్టించుకోకుండా దేశ ప్రయోజనాల కోసం పనిచేయాలని భాజపా పదాధికారులకు సూచించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయాలను అందుకుంది. యూపీతో సహా నాలుగు రాష్టాల్లో్ అధికారాన్ని మరోసారి కైవసం చేసుకుంది. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే 25 ఏళ్ల పాటు అధికారంలో ఉండేందుకు ప్రణాళికలు రచించుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే కుటుంబ పార్టీలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. అలాగే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందేలా కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. ఈ క్రమంలోనే దేశంలో కొన్ని రాజకీయ పార్టీలు అధికారం కోసం, తమ స్వార్థ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు బీజేపీ ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. 75 ఏళ్ల స్వాతంత్య భారతంతో రాబోయే 25 ఏళ్లకు లక్ష్యాలను నిర్దేశిరచాల్సిన ఆవశ్యకత బీజేపీపై ఉందన్నారు. వాటి కోసం నిరంతరం శ్రమించాల్సిన సమయం బీజేపీకి ఇదేనని పేర్కొన్నారు. దీంతో వచ్చే 25 ఏళ్లపాటు తామే అధికారంలో ఉండాలని భావిస్తున్నట్టు మోదీ పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సహా, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. భాషా వైవిధ్యం భారత దేశానికి గర్వకారణమని, అయితే దీనిపై వివాదాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భాషల ప్రాతిపదికపై వివాదాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతుండటం కొద్ది రోజులుగా మనం చూస్తున్నామని మోదీ చెప్పారు. ప్రతి ప్రాంతీయ భాషలోనూ భారతీయ సంస్కృతి ప్రతిబింబాన్ని బీజేపీ చూస్తోందని, అవి పూజించదగినవని పరిగణిస్తుందని చెప్పారు. భారత దేశ మెరుగైన భవిష్యత్తుకు ఇది అనుసంధానమని తెలిపారు. అన్ని ప్రాంతీయ భాషలకు జాతీయ విద్యా విధానం ప్రాధాన్యమిచ్చిందన్నారు. ప్రాంతీయ భాషల పట్ల మన నిబద్ధతకు ఇది నిదర్శనమని తెలిపారు.

# నేటినుంచి కాంగ్రెస్ రైతు రచ్చబండ

(మొదటి పేజి తరువాయి) వరంగల్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయించినట్లు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మే 21 నుంచి నెల రోజులపాటు రైతు రచ్చబండ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ముఖ్యనాయకుడు 21వ తేదీన ఒక్కొక్క చరిత్రాత్మక గ్రామాల్లో రైతు రచ్చబండ నిర్వహించాలని నిర్ణయించారు. పీసీసీ అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాలో జయశంకర్ సొంత గ్రామంలో రచ్చబండ సభలో పాల్గొంటానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో 30 రోజులపాటు అన్ని గ్రామాల్లో రైతు రచ్చబండ కార్యక్రమాలు జరుగుతాయని రేవంత్ తెలిపారు. జూన్ 21 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలు మినహాయించి మిగతా 15 నియోజక వర్గాల్లో 15 మంది ముఖ్యనాయకులను నియమించి రచ్చబండ సభలు విజయవంతం అయ్యేలా చూడాలని నేతలకు సూచించారు. పెరిగిన ధరలపై కూడా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

# కల్లాలలో రైతుల కన్నీళ్లు



**వికారాబాద్, మే 20 (అక్షర వెలుగు):** శుక్ర వారం కల్లాలలో రైతుల కన్నీళ్లు వికారాబాద్ జిల్లా తాండూరు మండలం భూలైలాస్ తండలో కల్లాలలో దాదాపు 50 మంది రైతులు, వారి పొలాల్లోని పండించిన వడ్లను ఐకేపీ కేంద్రం లేక దగ్గర లోని గుడి ముంగల అరబోసినారు నెల రోజుల నుండీ కొనుగోలు కోసం ఎదురు చూస్తున్న పరిస్థితిలో ఇరుక్కపోయారు. శుక్ర వారం రాష్ట్ర వ్యాప్తంగా 6854 ఐకేపీ సెంటర్లలో రైతు దుస్థితిని అమాద్మీ పార్టీ రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్ పర్సన్స్ ఇందిరా శోభన్ గారి ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ బార్క కృష్ణ యాదవ్ నాయకత్వములో రాములు శుక్ర వారం తీసుకున్న కల్లాలలో రైతుల కన్నీళ్ళు కార్యక్రమంలో భాగంగా సందర్శించిన సందర్భంలో వర్షము పడి ధాన్యము తడవడముతో రైతులు ఉరుకులు పరుగులు తీస్తూ అదరా బదరగ ధాన్యము కల్లాల దగ్గరికి ఊరికి తాటి పత్రిలు కప్పడానికి ప్రయత్నించారు సరిపడా తాటి పత్రిలు లేక చిరిగిన, రంధ్రాలు పడిన వాటితో కప్పడము వల్ల ధాన్యము తడిసినది, తడిసిన ధాన్యం మొలకలు ఎల్లి అమ్మకానికి పనికిరాకుండా పోయింది. అనేక మంది రైతులు వారు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రావడం లేదని కనీసం పెట్టుబడి కూడా రావడం లేదని తెలిపారు. పెట్టుబడి కోసం మూడు రూపాయల చొప్పున అప్పు తీసుకొస్తే కల్లాలలో ధాన్యము అమ్ముడుపోయి పైసలకి వడ్డీ కూడా సరిపోదని, రైతులు ఆవేదన చెందుతున్నారు మరొకవైపు మిల్లర్లు తరుగు పేరిట దోచుకుంటున్నారని వాపోయారు. వడ్ల కుప్పలకు సరిపడ తాడిపత్రి కూడా లేని దుస్థితి, ఇదే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ ఐకేపీ కేంద్రాల్లో ఉన్నా ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర చైర్ పర్సన్ ఇందిరా శోభన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమం లాగా రైతుల పక్షాన నిలబడుతూ వెంటనే రాష్టంలో ఉన్నటువంటి 6854 సెంటర్ లో ఉన్నటువంటి రైతులకు బాసటగా నిలుస్తూ వారి వరి ధాన్యాన్ని వెంటనే కోని న్యాయం చేలాని, మరో పది రోజుల్లో వ్యవసాయ పనులు మొదలు కానున్నాయి అనీ రైతులను రాజులు చేస్తాం, రైతు రాజ్యం తేస్తాం అన్నటువంటి ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్ల కు మద్దతు ధర ఇచ్చి వారందర్నీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ గఫార్, రాష్ట్ర పార్టీ నాయకులు లక్ష్మి నారాయణ పూస భాస్కం అదేవిధంగా వివిధ జిల్లాల ప్రతినిధులు, మెదక్ జిల్లా నాయకులు, మండల నాయకులు అనేక మంది రైతులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# బీబీ నగర్ ఎయిమ్స్‌పై కిషన్ రెడ్డి అబద్దాలు

(మొదటి పేజి తరువాయి) నియమించారు. నర్సింగ్ నియామకాల్లోనూ నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నర్సింగ్‌కు సంబంధించి 812 నర్సింగ్ పోస్టులు ఉండగా 200 పోస్టులను మాత్రమే భర్తీ చేశారని తెలిపారు. ఎయిమ్స్‌కు 200 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇంతవరకు కొత్త భవన నిర్మాణం ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు జరగకపోవడం దారుణమన్నారు. ఎయిమ్స్ లో జరుగుతున్న లోటుపాట్లను కేంద్ర వైద్య శాఖకు పూర్తిగా వివరిస్తామని మంత్రి తెలిపారు.

# పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు కెసిఆర్ తీపి కబురు




(మొదటి పేజి తరువాయి) యువతీ యువకు లకు వయో పరిమితిని పెం చాలని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన విన్నపానికి సానుకూలంగా కేసీఆర్ స్పందించారు. అంతే కాదు హుటాహుటిన ఆదేశా లను సైతం జారీ చేశారు. ఇందుకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, డీజీపీని సీఎం కేసీఆర్ ఆదేశించారు. కాగా.. 20తో పోలీస్ ఉద్యోగానికి దరఖాస్తు గడువు ముగియనుంది. రాత్రి 10 గంటల వరకూ మాత్రమే అభ్యర్థులకు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. తాజాగా కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో దరఖాస్తు గడువు మరికొద్ది రోజులు పొడిగించే అవకాశం ఉంది. ఇప్పటికే 17,291 ఉద్యోగాలకు గానూ దాదాపు 10 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇక వయోపరిమితి మరో రెండేళ్లు పొడిగించడంతో మరికొన్ని లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది. వయోపరిమితి పెంచాలని గురువారం డిజిపి ఆఫీస్ ముందు నిరుద్యోగులు ఆందోళనకు దిగారు.

# స్వర్ణం గెలిచిన నిఖత్ జరీన్‌కు అభినందనలు



(మొదటి పేజి తరువాయి) అతీతంగా కొనియాడారు. ఆమె భారతదేశ గౌరవాన్ని ఇనుమడింప చేశారని కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కవిత, మంత్రి వేమల ప్రశాంతరెడ్డి, ఎమ్మెల్యేలు బిగాల గణెశిశ్, జీవన్ రెడ్డి, షకీల్ అహ్మద్, బాజిరెడ్డి తదితరులు అభినందించారు. ప్రపంచంలో నిజామబాద్ పేరు మార్మోగేలా చేసిందన్నారు. ఇది జిల్లా వాసులుగా తమకెంతో గర్వకారకణమని నేతలు అన్నారు. ఆమె కృషి పట్టుదల నేటి తరం క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఎన్నో కష్టనష్టాలు ఓర్చి స్వర్ణం సాధించడం మామూలు విషయం కాదన్నారు.

# 22న జరిగే బషీర్ అభినందన సభను విజయవంతం చేయండి

మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ కాంత్



**నాగార్జునసాగర్, మే 20 (అక్షర వెలుగు):** నాగార్జున సాగర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఈనెల 22 ఆదివారం శ్రమశక్తి అవార్డు గ్రహీత ఎస్.కె.బషీర్ కు సన్మాన అభినందన ఏర్పాటు చేశారని, ఈ కార్యక్రమానికి కార్మిక రంగం సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు భారీ ఎత్తునతరలిరావాలని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని టీ ఆర్ ఎస్ కె వి నందికొండ మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ కాంత్ అన్నారు. ఆదివారం జరిగే కార్యక్రమం లో శ్రమశక్తి అవార్డు గ్రహీత బషీర్ ను ఘనంగా సన్మానించిన ఉన్నట్లు ఆయన తెలిపారు.

# పదో తరగతి విద్యార్థులకు చేయూత



**నాగార్జునసాగర్, మే 20 (అక్షర వెలుగు):** పైలాన్ కాలనీ వేమూరు అభిరామేశ్వరరావు ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదోవ తరగతి పరీక్షలకు హాజరయ్యే పేద విద్యార్థులకు నాగర్జునసాగర్ పైలాన్ కాలనీ ఏడవ వార్డుకు చెందిన సయ్యద్ హాజర్ తన సొంత ఖర్చుతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కెల్స్ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మద్దూకురి రాంబాబు, చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ హాజర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయిలో ఉండి.. మీ తల్లి తండ్రులకు..నాగార్జున సాగర్ కు మంచిపేరు తేవాలని ఆకాంక్షిచారు. పరీక్షలలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు, ఫయీమ్ సాగర్ రెడ్డి శివ ప్రతాప్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయ క్షేత్రాన్ని అభివృద్ధిపరచండి

పొల్సాని సుగుణాకర్ రావు



**కరీంనగర్, మే 20 (అక్షర వెలుగు):** కరీంనగర్ లో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో కొండగట్టు ఆంజనేయ దేవాలయ పరిరక్షణ సమితి అధ్యక్షులు పొల్సాని సుగుణాకర్ రావు గారు మాట్లాడుతూ కొండగట్టు ఆంజనేయ దేవాలయాన్ని అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. కొండగట్టు ఆంజనేయ దేవాలయం తెలంగాణలోని ప్రముఖ ఆంజనేయ క్షేత్రం. భక్తుల కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు విశ్వసిస్తారు. ప్రతిరోజు వేలాది భక్తులు, ఉత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. దాదాపు 20 కోట్ల రూపాయలు దేవునికి చెల్లిస్తారు. ఇంతటి ప్రాముఖ్య క్షేత్రంలో కనీస అవసరాలు లేని కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. తాగు దామంటే నీరు లేక, ఉందామంటే వసతి లేక రోజుల తరబడి స్వామి వారి సన్నిధిలో ఉండే భక్తుల బాధలు వర్ణనాతీతం. పరిశుభ్రత లేక వ్యాధిగ్రస్తులయ్యే అవకాశం ఉంది. పవిత్ర మాలధారులు మాల విరమణ సమయంలో ఇబ్బందికి గురి అవుతున్నారు. అలాగే దేవాలయాన్ని అనుకొని వందలాది ఎకరాల ప్రభుత్వ స్థలం కలదు. అట్టి స్థలాన్ని కేటాయించి కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని అభివృద్ధి పరచాలని గత ఐదు సంవత్సరాలుగా మేము విజ్ఞాపనలను, భజనలు, మౌన ప్రదర్శన ద్వారా కోరినప్పటికీ పాలకులకు చెవికెక్కడం లేదు. కొండగట్టు క్షేత్రానికి నిధులు కేటాయించి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పం పాలకులకు కలగజేయాలని ఉద్దేశంతో తేదీ 22-05-2022 ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు "శ్రీరామ నామజపం మరియు సుదర్శన యాగం కొండగట్టులో చేయుచున్నాము. ఇట్టి యాగంలో లో అధిక సంఖ్యలో పాల్గొని కొండగట్టు క్షేత్ర అభివృద్ధికి మీ సంఘీభావాన్ని తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆంజనేయ దేవాలయం రక్షణ సమితి సభ్యులు లింగంపల్లి శంకర్, దుర్గం మారుతి, పెండ్యాల సాయి కృష్ణ రెడ్డి,బేతి మహేందర్ రెడ్డి, కామారపు నరహరి, కూరగాయల తిరుపతి, బాశం కుమార్, వడ్డేపల్లి సుమన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో వైభవంగా నిత్యకళ్యాణం

**యాదాద్రి భువనగిరి, మే 20 (అక్షర వెలుగు):** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభు ప్రధానాలయంలో స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణోత్సవం శుక్రవారం ఉదయం అర్చక స్వాములు ప్రారంభించారు. ప్రధానాలయ ప్రాకార కళ్యాణ మండపంలో స్వామి అమ్మవార్లను దివ్య అలంకరించి తూర్పు అభిముఖంగా వేంచేపు చేసి కల్యాణ తంతును జరిపారు. ఈ కల్యాణ వేడుకలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. సాయంత్రం 6 గంటలకు లక్ష్మీ అమ్మవారి ఉంజల్ సేవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# తెలంగాణలో సమగ్ర అభివృద్ధి

సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల, మే 20 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం గోపాల్‌రావు పేట గ్రామంలో మంత్రి ఈశ్వర్ పర్యటించారు. రూ.80లక్షల విలువైన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభిం చారు. ఇందులో భాగంగా రూ.50 లక్షల నిధులతో చేపట్టే శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ రాజగోపురం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో సమైక్యాంధ్ర పాలనలో గ్రామాలు నిరాదరణకు గురయ్యాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమతో సమగ్ర అభివృద్ధి జరిగి గ్రామాల రూపురేఖలు మారాయని ఆయన వివరించారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమేనని, బీజేపీ, కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాలలో ఇలాంటి ఒక్క సంక్షేమ పథకం అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జెడ్పీ చైర్మన్ పూస్కురు పద్మజ, గ్రామ సర్పంచ్ జనగామ అంజయ్య, ఎంపీటీసీ జనగామ లక్ష్మి, బలరాం రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలలు కని సాకారం చేసుకోండి

విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**నాగర్‌కర్నూల్, మే 20 (అక్షర వెలుగు):** కలలు కనండి.. బాగా చదివి కన్న కలలను సాకారం చేసుకోండని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాలు, తాము కన్న కలలను నెరవేర్చుకునే విధంగా చదవాలని అన్నారు. అందుకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలోని కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడి కార్యక్రమం కింద గ్రామంలోని పాఠశాలలకు దాదాపు 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పాఠశాలల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే మార్చాల గ్రామంలో సుమారు రూ.6 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ విద్య, వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 7,390 కోట్లతో మౌలిక వసతులు కల్పించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన ఉరు- మన బడి, మన బస్తీ- మన బడి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. విద్యార్థులు పదో తరగతి తర్వాత ఎలాంటి కోర్సులు తీసుకోవాలి. ఏ కళాశాలలో ఏ కోర్సులు ఉన్నాయి, స్కాలర్షిప్స్ ఏ విధంగా పొందవచ్చు అనే పూర్తి వివరాలు తెలిపే కెరీర్ గైడ్ పోర్టల్ ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. మార్చాల గ్రామంలో వృత్తి విద్యా కోర్సుపెట్టాలని గ్రామస్తులు కోరగా అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని జిల్లా విద్యా అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీ రాములు, జెడ్పీ చైర్ పర్సన్ పెద్దపల్లి పద్మావతి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, అదనపు కలెక్టర్ మను చౌదరి, ఎంపీపీ మనోహర, జడ్పీటీసీ భరత్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాల దరఖాస్తు గడువుపొడిగింపు

రెండేళ్ల వయోపరిమితి పెంపుతో 26 వరకు అవకాశం

**హైదరాబాద్, మే 20 (అక్షర వెలుగు):** తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల దరఖాస్తు అభ్యర్థుల కోసంపోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మరో ప్రకటన చేసింది. దరఖాస్తు గడువును పెంచుతున్నట్లు ప్రకటించింది. 20తో గడువు ముగియాల్సి ఉండగా.. దీనిని మే 26వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపింది. పోలీసుశాఖ నియామకాల్లో అభ్యర్థుల వయోపరిమితిని మరో రెండేళ్లు పొడిగిస్తూ సీఎం కేసీఆర్ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 95 శాతం స్థానికత మొదటిసారిగా అమలులోకి రావడంతో పాటు, రెండేళ్ల కరోనా కారణంగా, తెలంగాణ యువతీ యువకులకు వయోపరిమితిని పెంచాలని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన విన్నపానికి సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. ఇందుకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, డీజీపీ మహేందర్ రెడ్డిని కేసీఆర్ ఆదేశించారు. దీంతో.. ఇప్పుడు దరఖాస్తుదారుల కోసం గడువు తేదీని పొడిగించినట్లు తెలుస్తోంది. పోలీసుశాఖతో పాటు ఫైర్, జైళ్లు, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్, ఎస్పీఎస్ ఉద్యోగాలకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల(మే) 2వ తేదీ నుండి పోలీస్ ఉద్యోగాల కోసం ధరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఒకే అభ్యర్థి ఎన్ని పోస్టులకైనా ధరఖాస్తు చేసుకోవచ్చు. ఉద్యోగాల దరఖాస్తుకు ఈనెల 20 రాత్రి 10 గంటల వరకు సమయమని తొలుత పేర్కొంది. అయితే వయోపరిమితి పెంచిన నేపథ్యంలో దరఖాస్తు గడువు తేదీని కూడా పెంచింది. మరోవైపు వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయంటూ కొందరు దరఖాస్తుదారులు ఫిర్యాదులు చేస్తుండడం గమనార్హం.

# గాంధీ పేరుతో కాంగ్రెస్ రాజకీయం

సికింద్రాబాద్ గాంధీ విగ్రహం తొలగించడం లేదు: తలసాని



**హైదరాబాద్, మే 20 (అక్షర వెలుగు):** స్వార్థ రాజకీయప్రయోజనాల కోసం కాంగ్రెస్ నేతలు మహాత్మాగాంధీ పేరును ఉపయోగించుకోవడం దుర్మార్గమని పశుసంవర్ధక శాఖమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు.సికింద్రాబాద్ ఎంజీరోడ్ లో గల మహాత్మా గాంధీ విగ్రహాన్ని తొలగిస్తున్నారనే తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ నేతలు రాజకీయ పబ్బం గడుపుకోవాలనే దురుద్దేశంతోనే నేడు ధర్నా చేపట్టడం దురదృష్టకరమని ఆయన అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహాత్మాగాంధీ అంటే మాకు ఎంతో గౌరవం వుందన్నారు. ఎంజీ రోడ్ లో గల గాంధీ విగ్రహం పరిసరాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడితే కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం ఉన్న మహాత్మాగాంధీ విగ్రహాన్ని తొలగిస్తారని చేస్తున్న ఆరోపణలు నిరాధారమన్నారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన జస్టిస్ అమర్నాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, అంజయ్య గౌడ్ లను సంప్రదించిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.ప్రస్తుతం ఉన్నపార్క్ ప్రాంతాన్ని మరింత విస్తరించి 60 లక్షల రూపాయల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.అధికారంలో ఉన్నప్పుడు గాంధీ జయంతి, వర్ధంతిలకు మాత్రమే హాజరై గాంధీ పార్క్ అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్ నేతలు నేడు గాంధీ పార్క్ అభివృద్ధి జరుగుతుంటే అక్కసుతో నిరాదర విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.

# పెరుగుతున్న ధరలపై దశలవారీ ఉద్యమం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ

**హైదరాబాద్, మే 20 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వ విధానాలతో నిత్యవసర వస్తువులు, సరుకుల ధరలు పెరగడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం వేస్తోందని ఆరోపించారు. పెంచిన ధరలను తగ్గించాలని మే 27న అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో నిరసనలు చేయాలని, 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, 31న హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వెనకబడిన వర్గాలకు అండగా ఉంటా

(మొదటి పేజి తరువాయి) శుక్రవారం యాదాద్రి జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ మీదుగా యాదాద్రికి వెళ్తుండగా అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి ఘన స్వాగతం పలికారు. కాగా.. అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం ఎన్ని ఓటములైనా భరిస్తామని చెప్పారు. ఆంధ్రలోనే అధికారం ఆశించలేదని... తెలంగాణలో అధికారం ఎలా ఆశిస్తానని ప్రశ్నించారు. వారసత్వ రాజకీయాలకు తాను వ్యతిరేకమన్నారు. రాజకీయాల్లో కొత్త తరం రావాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గెలుపు-ఓటములను జనసేన ప్రభావితం చేస్తుందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. కాగా... నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన జనసేన నేత సైదులు కుటుంబ సభ్యులను పవన్ పరామర్శించి... రూ.5 లక్షల భీమా చెక్కును అందజేశారు.

# జ్ఞానవాపి మసీదు వ్యవహారంపై సుప్రీం సంచలన నిర్ణయం

(మొదటి పేజి తరువాయి) పిటిషన్‌పై కూడా విచారణ జరపాలని జిల్లా జడ్జిని ఆదేశించింది. ఈ మసీదుని నిర్వహిస్తున్న అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ ఆదేశాలను జారీ చేసింది. ఈ మసీదు సముదాయంలో వీడియోగ్రాఫిక్ సర్వేకు ఆదేశించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మసీదు ప్రాంగణంలో శివలింగం, త్రిశూలం, కమలం వంటి హిందూ సంబంధిత అంశాలు ఈ సర్వేలో కనిపించినట్లు వార్తలు రావడంతో హిందువులు ఇక్కడ పూజలు చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. కేసును వారణాసి జిల్లా సీనియర్ మోస్ట్ జడ్జి విచారించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. మరింత అనుభవజ్ఞుడైన న్యాయాధికారి విచారణ జరిపితే బాగుంటుందని తెలిపింది. కొన్ని వీడియోలను బయటకు పొక్కేలా చేయడాన్ని ఆపాలని ఆదేశించింది. ఈ అంశం సంక్లిష్టత, సున్నితత్వాలను దృష్టిలో ఉంచుకుని, వారణాసిలోని సివిల్ జడ్జి సమక్షంలో విచారణలో ఉన్న సివిల్ దావాను ఉత్తర ప్రదేశ్ జ్యుడిషియల్ సర్వీస్‌లోని సీనియర్, అనుభవజ్ఞుడైన జ్యుడిషియల్ ఆఫీసర్ విచారిస్తే బాగుంటుందని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే గతంలో ఆదేశాలు ఇచ్చిన సివిల్ జడ్జిపై తన ఆదేశాల ప్రభావం ఏమీ ఉండదని స్పష్టం చేసింది. శివలింగం కనిపించినట్లు చెప్తున్న ప్రాంతాన్ని పరిరక్షిస్తూనే, ముస్లింలు ప్రార్థనలు చేసుకోవడానికి ఆటంకం లేకుండా చూడాలని మే 17న ఇచ్చిన తాత్కాలిక ఆదేశాలు కొనసాగుతాయని చెప్పింది. వివిధ వర్గాల మధ్య సౌభ్రాతృత్వం, శాంతియుత పరిస్థితులు ప్రస్తుతం చాలా అవసరమని వివరించింది. క్షేత్ర స్థాయిలో సంతులనం, ప్రశాంతత అవసరమని తెలిపింది. తాత్కాలిక ఆదేశాలతో మనకు కొంత సాంత్వన భావం కలగాలని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. దేశంలో సంతులన భావాన్ని కాపాడే ఉమ్మడి కార్యక్రమంలో మనం భాగస్వాములమని తెలిపారు. ఈ కేసులో తదుపరి విచారణను ఎనిమిది వారాలకు వాయిదా వేసింది. జ్ఞాన్‌వాపి మసీదు వీడియోగ్రాఫి సర్వే అభ్యంతర పిటిషన్‌పై సుప్రీం కోర్టులో శుక్రవారం విచారణ వాడివేడీగా సాగింది. ఈ తరుణంలో కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో అనే సస్పెన్స్ వీడింది. జిల్లా కోర్టులోనే విచారణకు మొగ్గు చూపిన సుప్రీం త్రిసభ్య ధర్మాసనం.. ఇదొక సంక్లిష్టమైన, సున్నితమైన అంశమని పేర్కొంది. ఈ కేసు పరిణామాలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయబోమన్న బెంచ్.. జ్ఞానవాపి మసీదు కాంప్లెక్స్ శివలింగాన్ని సంరక్షించడంతో పాటు నమాజ్ కొనసాగించుకోవచ్చన్న మధ్యంతర ఆదేశాలను మాత్రం కొనసాగించాలని తెలిపింది. అంతేకాదు.. ట్రయల్ జడ్జి కంటే అనుభవం ఉన్న జిల్లా జడ్జి సమక్షంలోనే వాదనలు జరగడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ మేరకు పిటిషన్‌ను వారణాసి జిల్లా కోర్టుకు బదిలీ చేస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు అడ్వొకేట్ కమిషన్ రూపొందించిన రిపోర్ట్.. బయటకు పొక్కడంపై సుప్రీం కోర్టు సీరియస్ అయ్యింది. ప్రత్యేకించి కొన్ని లీకులు మీడియాకు చేరుతున్నాయి. అది కోర్టుకు సమర్పించే అంశం. కోర్టులో జడ్జే కదా దానిని తెరవాల్సింది అని జస్టిస్ డీవై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. మరోవైపు కమిటీ రూపొందించిన రిపోర్ట్‌లోని వివరాలు బయటకు పొక్కడం కలకలం రేపుతోంది.

# సోనియాతో కిరణ్ కుమార్ రెడ్డి భేటీ

రాష్ట్ర రాజకీయాలపై చర్చించి ఉంటారని సమాచారం



**న్యూఢిల్లీ, మే 20 (అక్షర వెలుగు):** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీతో ఏపీ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. సుమారు 45 నిమిషాల పాటు జరిగిన భేటీలో పార్టీని బలోపేతం చేసే అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. గత మూడు రోజులుగా ఢిల్లీలోనే ఉన్నా కిరణ్ కుమార్ రెడ్డి.. వ్యక్తిగత పనిపై ఢిల్లీ వచ్చానన్న చెప్పారు. కాగా కిరణ్ కుమార్ రెడ్డి మూడు రోజుల్లో పలువురు పార్టీ నేతలను కలిసినట్లు సమాచారం. సోనియాతో సమావేశం ముగిసిన తర్వాత ఆయన హైదరాబాద్‌కు బయలుదేరారు. ఇదిలావుంటే కిరణ్ కుమార్ రెడ్డిని ఎపికి పిసిసి చీఫ్ చేస్తారన్న ప్రచారం సాగుతోంది. అయితే కాంగ్రెస్ ఎపిలో బలోపేతానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారని సమాచారం

# పెగాసెస్ వివాదంపై జూన్ 20 నాటికి నివేదిక

సుప్రీం కోర్టు ఆదేశాలు



**న్యూఢిల్లీ, మే 20 (అక్షర వెలుగు):** పెగాసెస్ వివాదంపై జూన్ 20 నాటికి నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పెగసస్ స్పై వేర్ పై కోర్టు నియమించిన నిపుణుల కమిటీ సమర్పించిన నివేదిక అందిందని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. మాల్‌వేర్ గురైనట్లు అనుమానిస్తున్న 29 మొబైల్ పరికరాలను పరీక్షించినట్లు టెక్నికల్ కమిటీ తెలిపిందని, టెక్నికల్ కమిటీ జర్నలిస్టుల వాంగ్మూలాలను కూడా నమోదు చేసిందని సిజెఐ వెల్లడించారు. మొబైల్ పరికరాల పరిశీలనను వేగవంతం చేయడానికి, తుది నివేదికను అందజేయడానికి టెక్నికల్ కమిటీ నాలుగు వారాల సమయం కోరింది. దీంతో జూన్ 20 నాటికి నివేదిక సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అయితే టెక్నికల్ కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని న్యాయవాది కపిల్ సిబల్ కోరారు. టెక్నికల్ కమిటీ నివేదికను బహిర్గతం చేయాలన్న సిబల్ వాదనను సొలిసిటర్ జనరల్ వ్యతిరేకించి.. దీన్ని మధ్యంతర నివేదికగా చూడాలని సొలిసిటర్ జనరల్ తెలిపారు. తదుపరి విచారణ జులైకి వాయిదా వేశారు. పెగాసస్ నిఘా స్కామ్‌ను పరిశీలిస్తున్న ముగ్గురు సభ్యుల కమిటీకి తమ రిపోర్ట్‌ను సమర్పించేందుకు అదనపు సమయాన్ని కోర్టు కేటాయించింది. సీజేఐ ఎన్వీ రమణ, జస్టిస్ హిమా కోహ్లీలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. నిపుణుల కమిటీ ఇప్పటి వరకు 29 మొబైల్ ఫోన్లను పరిశీలించినట్లు తెలుస్తోందని, పక్రియను పూర్తి చేసేందుకు వాళ్లకు మరింద అదనపు సమయాన్ని కేటాయిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. టెక్నికల్ కమిటీ తమ పక్రియను నాలుగు వారాల్లోగా పూర్తి చేస్తుందని, సూపర్‌వైజరీ జడ్జికు రిపోర్ట్ అందిన తర్వాత జూలైలో ఈ కేసును మళ్లీ విచారిస్తామని కోర్టు పేర్కొన్నది. పెగాసస్ వ్యవహారాన్ని తేల్చేందుకు ముగ్గురు సభ్యుల నిపుణుల కమిటీని గత ఏడాది అక్టోబర్‌లో సుప్రీంకోర్టు నియమించిన విషయం తెలిసిందే. పెగాసస్ స్పైవేర్‌తో ప్రభుత్వం ప్రముఖులపై నిఘా పెడుతున్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఆ కేసులో కొందరు సుప్రీంను ఆశ్రయించారు.




# చలన చిత్రం




# ఎఫ్-3కి సెన్సార్ పూర్తి

### 2గంటల 28 నిముషాల రన్ టైమ్ ● 27 విడుదల కాబోతున్న సినిమా

బ్లాక్ బస్టర్ హిట్ మూవీ ఎఫ్ 2 చిత్రానికి సీక్వెల్‌గా ఎఫ్ 3 రాబోతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ మూవీకి సెన్సార్ కార్యక్రమాలు పూర్తయాయి. విక్టరీ వెంకటేష్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోలుగా, తమన్నా భాటియా, మెహ్రీన్ పిర్జాదా వారికి జంటగా నటించిన ఈ ఔట్ అండ్ ఔట్ కామెడీ మూవీలో మోస్ట్ వాంటెడ్ బ్యూటీ పూజా హెగ్డే స్పెషల్ సాంగ్‌లో అలరించబోతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ మూవీని ఈనెల 27న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. నేపథ్యంలో చిత్రబృందం జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే, ఈ మూవీ నుంచి వచ్చిన థియేట్రికల్ ట్రైలర్, సాంగ్స్‌కు ప్రేక్షకులనుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై కూడా భారీగానే అంచనాలు పెరిగాయి. ఇక ఈ మూవీకి తాజాగా సెన్సార్ పూర్తయ్యింది. 2 గంటల 28 నిమిషాల రన్ టైమ్ తో ఈ సినిమాకి క్లీన్ యూ సర్టిఫికేట్ వచ్చిందని మేకర్స్ తెలిపారు. అంతేకాదు, సెన్సార్ బోర్డ్ సభ్యులు ఎఫ్ 3 సినిమా చూసి ఫుల్ ఎంజాయ్ చేసినట్టు తెలుస్తోంది. చాలాకాలం తర్వాత క్లీన్ అండ్ హెల్తీ ఎంటర్‌టైనర్‌ను వీక్షించినట్లు చెప్పారట. మొత్తానికి సెన్సార్ వారు కూడా పాజిటివ్‌గా చెప్పడంతో హిట్ అని ఫ్యాన్స్ ఫిక్సైపోయారు. కాగా, ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు - శిరీష్ నిర్మించారు. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



# ప్రముఖ నటుడు చలపతి కన్నుమూత

ప్రముఖ నటుడు కెప్టెన్ చలపతి చౌదరి (67) గురువారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కర్ణాటకలోని రాయ్‌చూర్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త విన్న పలువురు సెలబ్రిటీలు చలపతి చౌదరికి నివాళులు అర్పిస్తున్నారు. కాగా విజయవాడకు చెందిన చౌదరి రాయ్‌చూర్‌లో స్థిరపడ్డారు. తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో కలిపి వందకు పైగా సినిమాల్లో నటించారు. చిరంజీవి, శివరాజ్ కుమార్, బాలకృష్ణ వంటి పలు స్టార్ హీరోల సినిమాల్లో ముఖ్య పాత్రలు పోషించారు. అలాగే బుల్లితెరపై ప్రసారమయ్యే పలు సీరియల్స్‌లోనూ కనిపించారు. ఇటీవల ఆయన నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన అఖండ చిత్రంలోనూ కనిపించి మెప్పించారు.


# మహేశ్ సినిమా కోసం త్రివిక్రమ్ భారీ ప్లాన్స్



సూపర్ స్టార్ మహేష్ బాబు - డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో హ్యాట్రిక్ మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇది మహేశ్ కెరీర్ లో 28వ చిత్రం. ఇప్పటికే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించిన ఈ చిత్రాన్ని.. త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. అయితే ఈలోగా మూవీకి సంబంధించి అనేక రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. మహేశ్ మూవీలో ఓ కీలక పాత్రలో మరో హీరో నటించనున్నారని గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అది గెస్ట్ రోల్ కు మించి వుంటుందని.. దీని కోసం త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇప్పటికే ఇద్దరు ముగ్గురు హీరోలని సంప్రదిస్తున్నారని టాక్ నడుస్తోంది. స్పెషల్ క్యారక్టర్ కోసం టాలీవుడ్ యంగ్ హీరోలైన శర్వానంద్ లేదా నితిన్.. లేదా నానిలలో ఎవరైనా ఒకరు సెట్ అవుతారని త్రివిక్రమ్ భావిస్తున్నారట. ఇది 'అల వైకుంఠపురములో' చిత్రంలో అక్కినేని హీరో సుశాంత్ ప్లే చేసిన పాత్ర తరహాలో ఉంటుందని టాక్ వచ్చింది. అలానే అది చాలా వరకు నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్ర అని.. చివరికి పాజిటివ్ గా మారుతుందని అంటున్నారు. అలాంటి పాత్ర చేయడానికి ఏ హీరో అంగీకరిస్తారు? అసలు ఇందులో నిజమెంతనేది తెలియాలంటే ఇంకొన్నాళ్ళు ఆగాల్సిందే. 'అతడు' 'ఖలేజా' తర్వాత మహేశ్ - త్రివిక్రమ్ కలయికలో రాబోతోన్న ÷ూఓ:28 సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇదొక పక్కా కమర్షియల్ ఎంట్టంల్గ÷నర్ అని తెలుస్తోంది. 'సర్కారు వారి పాట' సక్సెస్ జోష్ లో ఉన్న మహేష్.. ఈ మూవీ కోసం ఆసక్తిగా ఉన్నారని తెలుస్తోంది. ఇందులో 'మహర్షి' హీరోయిన్ పూజా హెగ్డే మరోసారి సూపర్ స్టార్ తో జోడీ కట్టనుంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) భారీ బ్జడెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఎస్ఎస్ థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఆర్. మది సినిమాటోగ్రాఫర్ గా.. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేయనున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించనున్నారు. ÷ూఓ:28 రెగ్యులర్ షూటింగ్ జూన్ లో మొదలు కానుందని ఇటీవల మహేశ్ బాబు బహిరంగ లేఖలో పేర్కొన్నారు. అయితే అంతకంటే ముందు మే 31న నటశేఖర కృష్ణ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ అనౌన్స్ మెంట్ ఉండే అవకాశాలు ఉన్నాయి. దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది.

# ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా సోషల్ మీడియాలో హల్‌చల్

## ఎన్టీఆర్ బర్త్‌డే స్పెషల్





యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పేరు సోషల్ మీడియాలో మార్మోగిపోతోంది. మే 20 ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని ఒకరోజు ముదునుంచే హడావుడి మొదలు పెట్టారు ఫ్యాన్స్. ఆర్ఆర్ఆర్‌తో దేశవ్యాప్తంగా బెస్ట్ యాక్టర్ అని పిలిపించుకుంటున్న తారక్‌కు నీరాజనాలు పలుకుతూ పలు ఫొటోలను షేర్ చేస్తూ సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. అటు ఎన్టీఆర్ సైతం తన 30, 31వ చిత్రాలకు సంబంధించిన అప్‌డేట్‌లను షేర్ చేసి అభిమానులను సర్‌ప్రైజ్ చేశాడు. పలువురు సెలబ్రిటీలు తారక్‌తో తమకున్న అనుబంధాన్ని పంచుకుంటూ ఆయనకు బర్త్‌డే విషెస్ చెప్పారు. ఎన్టీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాగే జనాల హృదయాలను గెల్చుకోవాలని ఆకాంక్షించారు.



ఎన్టీఆర్‌కు ప్రత్యేకంగా విషెష్ చెప్పిన రామ్‌చరణ్

### బర్త్‌డే విషెస్ తెలిపిన పలువురు నటులు

యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తారక్ కు ప్రత్యేకంగా బర్త్ డే విషెస్‌ను తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. దీనిలో ..'సోదరుడు, సహ నటుడు, స్నేహితుడు.. నాకు తారక్ ఎవరో పదాలు నిర్వచించగలవని నేను అనుకోను. పుట్టినరోజు శుభాకాంక్షలు'..అని చరణ్ ట్వీట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాంతో ఈ ఇద్దరు హీరోల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి నటించిన భారీ పాన్ ఇండియన్ సినిమా ఆర్ఆర్ఆర్ ఎంతటి ఘన విజయాన్ని అందుకుందో అందరికీ తెలిసిందే. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీలో చరణ్ అల్లూరి సీతారామరాజుగా, తారక్ కొమురం భీమ్ పాత్రలో నటించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సినిమాలో ఇద్దరు అన్నదమ్ములుగా నటించారు. ఈ సినిమా సమయంలో ఇద్దరం మంచి స్నేహితులమయ్యామని ఆర్ఆర్ఆర్ ప్రమోషన్స్‌లో చెప్పిన సంగతి తెలిసిందే. బయట కూడా చరణ్ - తారక్‌ల మధ్య మంచి బాండింగ్ ఉంది. ఆ బాండింగ్ ఎటువంటిదో మరోసారి చరణ్ ట్వీట్ రూపంలో తారక్ బర్త్ డే సందర్భంగా తెలియజేశారు. ఇక ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా సూపర్ స్టార్ మహేశ్ బాబు, వెంకటేష్ దగ్గుబాటి, దర్శకుడు బుచ్చిబాబు, హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ సహా పలువురు సినీతారలు సోషల్ మీడియా వేదికగా బర్త్ డే విషెస్‌ను తెతెలిపారు.




# రెండు సినిమాల అప్‌డేట్స్ విడుదల

మే 20 యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులతో పాటు ఎన్టీఆర్‌కి కూడా ఈ బర్త్ డే ఎంతో ప్రత్యేకమైనది. ఎందుకంటే, ఆర్ఆర్ఆర్లాంటి భారీ హిట్ అందుకొని పాన్ ఇండియా స్టార్‌గా క్రేజ్ సాధించిన తర్వాత వచ్చిన బర్త్ డే కావడం. ఈ సందర్భంగా ఎన్టీఆర్ తన తదుపరి చిత్రాలకు సంబంధించిన వరుస అప్డేట్స్ వచ్చేశాయి. వరుసగా రెండు సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్వచ్చాయి. ఎన్టీఆర్ 30వ సినిమాకు సంబంధించి..కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఎన్టీఆర్ 30 నుంచి తారక్ ను రివీల్ చేయకుండానే.. పవర్ ఫుల్ వాయిస్ ఓవర్‌తో తన పాత్ర ఎంత పవర్ ఫుల్‌గా ఉంటుందో వీడియో ద్వారా హింట్ ఇచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా ఎన్టీఆర్ 3 చిత్రానికి సంబంధించిన అఫీషియల్ అప్‌డేట్ కూడా వచ్చేసింది. 'కేజీయఫ్' సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ ఓ సినిమా చేయబోతున్నారు. ఈ విషయాన్ని దర్శకుడు ప్రశాంత్ నీల్, హీరో ఎన్టీఆర్, నిర్మాతలు మైత్రీ మూవీ మేకర్స్ కూడా కన్‌ఫర్మ్ చేశారు. ఎట్టకేలకు ఈరోజు తారక్ బర్త్ డే సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను కన్‌ఫర్మ్ చేస్తూ మేకర్స్ తారక్ లుక్‌తో ప్రకటించారు. ఇందులో ఎన్టీఆర్ గుబురు గడ్డం కోరమీసంతో మోస్ట్ వైలెంట్‌గా మహా మాస్ అవతారంలో కనిపిస్తున్నారు. చెప్పాలంటే ఆయన కెరీర్‌లో ఇటువంటి మేకోవర్‌లో కనిపించడం ఇదే మొదటిసారి. ఇక ఈ పోస్టర్‌లో.. 'రక్తంతో తడిసిన నేల మాత్రమే గుర్తుకు వస్తుంది.. ఆయన నేల.. ఆయన పాలన. అయితే, అది కచ్చితంగా ఆయన రక్తం కాదు'.. అని మేకర్స్ పేర్కొన్నారు. దీనిని బట్టి చూస్తుంటే కేజీఎఫ్ సిరీస్ కంటే రెండింతలు హై ఓల్టేజ్ యాక్షన్ సినిమాగా ఎన్టీఆర్ 31 రూపొందనుందని అర్థమవుతుంది. ఇక ఈ ప్రాజెక్ట్‌ను 2023, ఏప్రిల్ నుంచి సెట్స్‌పైకి తీసుకురాబోతున్నట్టు మేకర్స్ వెల్లడించారు. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రానికి సంబంధించిన తాజా సమాచారాన్ని మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. ఈ చిత్రం నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణలో.. యువసుధ ఆర్ట్స్ పతాకంపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మిస్తున్నారు. యంగ్ టైగర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. తాజాగా చిత్రయూనిట్ ఓ గ్లింప్స్‌ని కూడా విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌లో ఎన్టీఆర్ ఫేస్‌ని చూపించలేదు కానీ.. అతని పాత్రకు సంబంధించిన పవర్‌ని, అలాగే ఓ పవర్ ఫుల్ డైలాగ్‌ని వదిలారు. ఎన్టీఆర్ అభిమానులు ఊహించని ఈ మాస్ ట్రీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com